# RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఫిబ్రవరి : 06 మంగళవారం సంపుటి : 28 సంచిక : 27







..2వ పేజీలో

## ఆర్టీసి బస్సు - ఆటో ఢీ ఒకరు మృతి

## టీడీపీ పార్లమెంటు అభ్యర్థిగా నూకసాని ?



అగ్ని న్యూస్, ఒంగోలు:బలహీన వర్గాలకి చెందిన బీసీ నాయకులు టీడీపీ జిల్లా అధ్యక్షులు డా.నూకసాని బాలాజీ పేరు ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ ఈ మధ్య కాలంలో జయహో బీసీ కార్యక్రమానికి పిలుపునివ్వడం ద్వారా బీసీ లతో కార్యక్రమం విజయవంతం గా నిర్వహిస్తున్నారు. ప్రకాశం జిల్లా అధ్యక్షులు నూకసాని, మరింత దూకుడు పెంచటం తో పార్లమెంట్ లోని ప్రతి నియోజక వర్గంలో తెలుగు తమ్ముళ్లు కాస్తా ఉత్సాహంగా ఉన్నారు.వరుసగా జరుగుతున్న జయహో బీసీ కార్యక్రమాలు యర్రగొండపాలెం నియోజక వర్గం యువత లో ..2వ పేజీలో

# "చలో అసెంబ్లీని" అడ్డుకోలేరు !

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు !!

- టీడీపీ మండల కన్వీనర్ మెట్టు





అగ్ని న్యూస్, పెద్దారవీడు: రాష్ట్ర ప్రభుత్వ దమన నీతిని, నియంతృత్వ పోకడలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఏది ఏమైనా "ఛలో అసెంబ్లీ" జరుగుతుందని టిడిపి మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాలకు, పోలీసులకు భయపడేది లేదని,మా సర్పంచ్ ల తడాఖాను ఈ ప్రభుత్వానికి రుచి చూపించి తగిన బుద్ధి చెబుతామని ఆయనహెచ్చరించారు.మండలంలో నెలకొన్న నీటి సమస్య మీద ఎంపీడీవో రాజుకుమార్ కి ఎంపీడీవో కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ నందు సోమవారం అర్జీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండలం టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి, మండల మాజీ అధ్యక్షులు ..2వ పేజీలో

# దడ పుట్టిస్తున్న కరెంట్ బిల్లులు....!

- వేల రూపాయల బిల్లులతో వినియోగదారులపై పెను భారం!!
- నెలలు తరబడి డోర్ లాక్ లు
- ప్రజలపై పడుతున్న అధిక స్లాబ్ రేట్లు
- బిల్లులు కడతారా.. జైలుకు పోతారా..?
- ప్రశ్నించిన వారిపై కేసులు పెడతానంటూ బెదిరింపులు!!
- లంచావతారం ఎత్తిన విద్యుత్ ఏ.ఈ.
- అధిక బిల్లులపై "స్పందన"కు భారీగా అర్జీలు



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడులో విద్యుత్ వినియోగదారులకు ఎండాకాలం రాకముందే ముచ్చెమటలు పడుతున్నాయి. రెస్టారెంట్లకు,చిరు దుకాణాలకు వేళల్లో కరెంట్ బిల్లులు వస్తున్నాయి. వ్యాపారస్తులకు ఒకింత అయితే కూలి పని చేసుకునే వారికి సైతం వేలల్లో కరెంట్ బిల్లులు రావడంతో ..7వ పేజీలో

## విధుల్లో చేరిన ఎస్ఐ సాంబ శివయ్య




అగ్ని న్యూస్, త్రిపురాంతకం: త్రిపురాంతకం నూతన ఎస్ఐ గా సాంబ శివయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐ గా పనిచేసిన సుదర్శన్, యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సాంబ శివయ్యను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో వాటిని ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా జరిగేలా కృషి చేస్తానన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

### - మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు



అగ్ని న్యూస్,మార్కాపురం: మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ మాట్లాడకూడదని మార్కాపురం మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు తెలిపారు. రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా సోమవారం మార్కాపురం మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు రోడ్లపై జరుగుతున్న ప్రమాదాలు గురించి అవగాహన కార్యక్రమంలో భాగంగా మార్కాపురం జిల్లా వైద్యశాల సిబ్బంది, సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. రవాణా భద్రత గోడ పత్రాలను హాస్పటల్ ప్రాంగణంలో అతికించి అక్కడ ఉన్న ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వి చక్ర వాహనం పై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు తప్పక హెల్మెట్ ఉండాలని, కారు, బస్సు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ లో వెళ్లేటప్పుడు వెనుక ముందు చూసుకొని బ్రేకులు వేయాలని స్పీడ్ బ్రేకర్ దగ్గర సడెన్ బ్రేకులు వేయకుండా వాహనదారులు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**అగ్ని ఇప్పుడు మీ చేతిలో:**

## ఆర్టిసి బస్సు - ఆటో డి ఒకరు మృతి

అగ్ని న్యూస్, కంభం: బెస్తవారిపేట పట్టణంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఆర్టీసీ బస్సు నంద్యాల కి వెళ్తున్న క్రమంలో ఆటోను ఢీకొనడంతో అక్కడికక్కడే ఒక వ్యక్తి మృతి చెందారు.మృతుడు మార్కాపురంకు చెందిన వ్యక్తిగా గుర్తించారు.బేస్తవారిపేట ఎస్సై నరసింహా రావు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని శవ పరీక్షల కోసం కంభం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.మృతుని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# "చలో అసెంబ్లీని" అడ్డుకోలేరు !

గొట్టం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా టిడిపి నాయకులు జడ్డ రవి,గుమ్మా గంగరాజు, దేవరాజు గట్టు ఎంపిటిసి దండ వెంకటేశ్వర రెడ్డి, ఏరువ పాపిరెడ్డి, గుండంచర్ల, బీచేర్లో పల్లె సర్పంచ్ లు ఇండ్ల రామకృష్ణారెడ్డి, ఆకుమళ్ళ శ్రీనివాసరెడ్డి, నాయకులు, తిరుమలరెడ్డి వెంకటరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీసులు మంగళవారం నిర్వహించే "చలో అసెంబ్లీ" కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తు గా టిడిపి మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి, బీచెర్లోపల్లె సర్పంచ్ ఆకుమళ్ళ శ్రీనివాస్ రెడ్డి, గుండంచర్ల సర్పంచ్ ఇండ్ల రామకృష్ణారెడ్డికి నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా మెట్టు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మా గ్రామాల అభివృద్ధి కోసం, మా గ్రామీణ ప్రజల, సర్పంచ్ ల న్యాయబద్ధమైన 16 డిమాండ్లను పరిష్కరించమని కోరుతూ 6 న "చలో అసెంబ్లీకి" రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్, సర్పంచ్ ల సంఘాలు పిలుపు ఇచ్చినట్లు తెలిపారు. కానీ "చలో అసెంబ్లీకి" రెండు రోజుల ముందు నుంచే మండలంలో సర్పంచులు, నాయకులను రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా నోటీసులు జారీ చేస్తున్నారని , అలాగే మా అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ని ఆదివారం రాత్రి నుంచి హౌస్ అరెస్ట్ చేసి రెండు జీపులు, 20 మంది పోలీసులతో ఇంటిని చుట్టుముట్టి రాజేంద్రప్రసాద్ ని అక్రమంగా నిర్బంధించారని ఆరోపించారు. ఎన్ని పోలీస్ నిర్బంధాలు ఎదురైనా వాటన్నింటిని ఎదుర్కొని అధిగమించి "చలో అసెంబ్లీకి" హాజరు కావాల్సిందిగా మండలంలోని సర్పంచులకు, నాయకులకు ఆయన పిలుపునిచ్చారు.

## టీడీపీ పార్లమెంటు అభ్యర్థిగా నూకసాని ?

ఉగ్రూతలు ఊగించటం తో పాటు సంతనూతలపాడు లో యావత్ ప్రజలను చైతన్య వంతులను చేసింది. అలాగే ప్రతి నియోజక వర్గం లో తనదైన ముద్రను నూకసాని కనపర్చారు.ఈ మధ్య కాలంలో అధికార పార్టీ పక్క జిల్లా నాయకులను ఒంగోలు ఎంపీ గా నియమించాలి అని చూసినప్పటికీ, ప్రభుత్వం మీద వున్న అసంతృప్తి , నూకసాని బాలాజీ జయహో బీసీ తో ప్రజల్లో కి దూసుకు పోవటం తో ఎవరు కూడా ముందుకు రావటం లేదని ప్రజల్లో చర్చనీయాంశంగా వుంది. బీసీ ల పార్టీ గా పేరు పొందిన తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా నూకసాని పేరు తెర మీదకు తీసుకు రావడంతో వారి అభిమానుల్లో, పార్టీ లోను చర్చ జరుగుతుంది.



# లక్ష్యం కోసం అడుగులు వేయాలి


**- కమలా విద్యా సంస్థల అధినేత పెనుగొండ పవన్ కుమార్**






అగ్ని న్యూస్,మార్కాపురం: లక్ష్యం కోసం అడుగులు పడినపుడే విజయ పరంపరకు దారి కనిపిస్తుందని కమలా విద్యా సంస్థల అధినేత పెనుగొండ పవన్ కుమార్ అన్నారు.పట్టణం లోని కమలా జూనియర్ కళాశాల ప్రాంగణంలో సీనియర్ విద్యార్థులకు, జూనియర్ విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పవన్ కుమార్ మాట్లాడుతూ అందరూ బాగా చదువుకోవాలని, మంచి భవిషత్ వుంటుందని అన్నారు.మీ శక్తి మీకు తెలియదని, సీరియస్ గా తీసుకొకపోవడం వల్ల మాత్రమే చదువులో వెనుక బడి వుంటారని అది ఒక చదువు కే కాదు జీవితం ,వ్యాపారం ,ఉద్యోగం అన్ని రంగాలకు అది వర్తిస్తుందని అన్నారు.నీకు ,నీ కుటుంబానికి ,నీ సవ రాజానికి మంచి జరుగుతుందని నీవు భావిస్తే ఏమి ఆలోచించకుండా ముందుకు అడుగు వేయాలని,దానిని సాధించడానికి అన్వేషణ మొదలయితే విజయానికి బాట ఏర్పాటు అవుతుందనీ తెలిపారు.అనంతరం కమలా హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎం పుల్లయ్య ,కమలా సి బి ఎస్ ఈ ప్రిన్సిపాల్ రంజన్ ,కళాశాల ప్రిన్సిపాల్ దేసు సుధాకర్ ,వైస్ ప్రిన్సిపల్ వెంకట శేషు , ఏ ఓ సుధాకర్, అధ్యాపకులు ప్రసంగించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కమలా జూనియర్ కళాశాల అధ్యాపకులు,నాన్ టీచింగ్ సిబ్బంది ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏ ఏం సి పాలకమండలి ని సత్కరించిన హెచ్ ఎం మునగాల



అగ్నిన్యూస్, మార్కాపురం: వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) నూతన చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ భేగ్ ను,డైరెక్టర్లు పి ఎల్ పి యాదవ్, ఇ.శారద రంగస్వామి గౌడ్ లను సోమవారం మార్కెట్ యార్డు కార్యాలయంలో జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు గోపాలుని రమేష్ బాబు, క్రిష్ణా రెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.రైతులకు మేలు చేసే కార్యక్రమం చేపట్టాలని ఆకాంక్షించారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది

**- బీజేపీ నాయకులు రాజా శ్రీకాంత్**



అగ్ని న్యూస్,మార్కాపురం: ఎంతో ప్రతిష్టాత్మకంగా భారత ప్రధాని నరేంద్రమోదీ విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశ పెట్టారని,కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకాన్ని నిర్లక్ష్యం చేస్తోందని బీజేపీ ఓ బి సి స్టేట్ లీడర్ కోటవంటి రాజా శ్రీకాంత్ ఆరోపించారు.18 రకాల చేతి వృత్తుల వారికి గొప్ప చేయూత , చేతివృత్తులు హస్తకళాకారుల ఆత్మగౌరవాన్ని పెంపొందించే పథకంగా ఉన్న విశ్వకర్మ యోజననుచేతి వృతుల వారికి అందించవలసిన సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తోందని ఆయన అన్నారు.60శాతం ప్రజల అభ్యున్నతి, ఆత్మగౌరవం ను పెంపొందిస్తూ కుటుంబానికి మానసిక స్థైర్యాన్ని కలిపించి దేశ అభ్యున్నతిలో భాగస్వామ్యం చేసే గొప్ప పథకం అని,ఇటువంటి గొప్ప సంక్షేమ అభివృద్ధిని ఆంధ్రప్రదేశ్ లో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో అవగాహన కార్యక్రమాలు నామమాత్రంగా నిర్వహిస్తు పలు దఫాలుగా వాయిదాలు వేస్తున్నారని,నమోదు కార్యక్రమం కామన్ సర్వీస్ సెంటర్లు , సచివాలయాలు , పంచాయతీ కార్యాలయాలు, కలెక్టరేట్ల వద్ద ఏర్పాటు చేసి ఉచితంగా నమోదు చేయవలసి ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణం గా రుసుములు వసూలు చేస్తున్నారని అన్నారు. సి ఎస్ సి కేంద్రాలలో అక్రమ వసూళ్లు చేపడుతున్నారనీ అధికారుల పర్యవేక్షణ లేకుండా పోయిందన్నారు.ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పై అవగాహన ప్రచారం నిర్వహించాలనీ ఆయన కోరారు.పంచాయితీ లాగిన్ ల వద్ద అప్లికేషన్లు పెండింగ్ ఉంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదనీ అర్హత కోసం వృత్తికి సంబంధించి ఏ విధమైన పత్రాలు అవసరం లేకున్నా అవి కావాలంటూ గ్రామాల్లో లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.జిల్లాలో ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశాలు కలెక్టరేట్ల వద్ద నామ మాత్రంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ఉచితంగా నమోదు చేయాలనీ అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలనీ దీనికి సంబంధించి వివరాలు అన్ని పంచాయతీ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసి నమోదు కోసం అక్రమ రుసుములు నిరోధించి 18 రకాల చేతివృత్తులు హస్తకళల వృత్తుల వారికి అవగాహన కల్పించాలని మార్కాపురం సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి అధికారులకు దీని మీద చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ పట్టణ అధ్యక్షులు పీ. కామేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ, మార్కాపురం నియోజకవర్గ విశ్వకర్మ యోజన కన్వీనర్ అల్లాకుల సుబ్బారావు, ఓబీసీ ఐటీ కన్వీనర్ దేవుండ్ల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ స్టేట్ కరాటే పోటీలలో ఎమ్మెస్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

అగ్ని న్యూస్,మార్కాపురం: బాపట్ల పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో వై ఎన్ ఆర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన ఇంటర్ స్టేట్ ఇన్విటేషన్ కరాటే చాంపియన్షిప్ పోటీలలో మార్కాపురం ఎమ్మెస్ స్పోర్ట్స్ కరాటే స్కూల్ చెందిన విద్యార్థులు 10 గోల్డ్, 6 సిల్వర్ , 3 బ్రాంజ్ మెడల్స్ సాధించారని మార్కాపురం యం యస్ స్పోర్ట్స్ చీఫ్ ఎగ్జామినర్ మారం రెడ్డి శ్రీనివాసరెడ్డి, తోట ప్రసాద్ లు తెలిపారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు సాయి జగదీష్ 2,తేజ వర్ధన్ 2, దేవ హర్ష,తేజేష్ 2 ,ధనుష్ రెడ్డీ,.జశ్వంత్.వినీత రెడ్డి,.మహితా రెడ్డి, ప్రవీణ్ కుమార్,.శర్వానిష్ లను జిల్లా కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా జిల్లా సెక్రెటరీ నల్లూరి మోహన్ రావు, ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ కొండూరు కీర్తన ప్రెసిడెంట్ మిల్టన్ శాస్త్రి లు అభినందించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
06 మంగళవారం,ఫిబ్రవరి 2024

## ఎనీ టైం అందుబాటులో ఉంటా

### తాటిపర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ సైదులు



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా నియమితులైన వెంకట సైదులు సోమవారం ఎర్రగొండపాలెం లో వైయస్సార్ నియోజకవర్గ ఇంచార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండాలని, పక్షపాతం లేకుండా విధులు నిర్వహించాలని, శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలని తాటిపర్తి చంద్రశేఖర్, ఎస్ఐ వెంకట సైదులు ని కోరారు. దీనికి ముందు ఆయన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో మార్కాపురం గ్రామీణ , త్రిపురాంతకం , పొదిలి మండలలో ఫ్రెండ్లీ పోలీసింగ్ తో పాటు ట్రాఫిక్ నియంత్రణలో తన మార్క్ చూపించి సమర్థవంతంగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎనీ టైం అందుబాటులో ఉంటానని నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి సమస్యలు తెలియజేయవచ్చని మండల ప్రజలకు సూచించారు.

## టీడీపీ జనసేన ప్రభుత్వం తోనే అందరి కష్టాలకు విముక్తి



అగ్ని న్యూస్,మార్కాపురం: తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రతి ఒక్కరి కష్టాలు తీర్చడం సాధ్యం అని టిడిపి ఇన్చార్జ్ కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విఘ్నేష్ రెడ్డి తెలిపారు. మండలం లోని నికరంపల్లి గ్రామం లో సోమవారం భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, కందుల ను హారతులు, పూలదండలు, శాలువాలతో స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలభై సంవత్సరాలు విలువలతో కూడిన రాజకీయాలకు పెట్టింది పేరు చంద్రబాబు నాయుడు అని, అక్రమంగా కేసులో ఇరికించి చంద్రబాబునాయుడును ఇబ్బంది పెట్టిన ఈ ప్రభుత్వం త్వరలో పతనం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రమణారెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇస్తే కాంగ్రెసు నుంచి పోటీకి సిద్ధం

### - తిరుమల నాయుడు



అగ్ని న్యూస్, గిద్దలూరు: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ స్క్రీనింగ్ కమిటీకి గిద్దలూరు అసెంబ్లీకి తన పేరును పరిశీలించాలని నారు తిరుమల నాయుడు దరఖాస్తు సమర్పించారు. ఏప్రిల్ లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున గిద్దలూరు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తా అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను ఎక్స్ ఆర్మీ వ్యక్తి గా నియోజకవర్గం లోని స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉన్నానని తమ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అధికంగా ఉన్నారని జైభారత్ సమాచార హక్కు సంఘం జాతీయ నాయకునిగా ఉండి నియోజవర్గం లో ప్రజల సమస్యల్లో పాలు పంచుకొని వాటి పరిష్కారానికి కృషి చేశానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభిమానులు, పాల్గొన్నారు.



## జయహో బిసి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

అగ్ని న్యూస్,మార్కాపురం: మంగళవారం సాయంత్రం 5 గంటలకు మార్కాపురం మండలం రాయవరం గ్రామంలో నిర్వహించనున్న జయహో బీసీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఎంసీ మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ,ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు నూకసాని బాలాజీ, చీరాల టిడిపి ఇన్చార్జి ఎం ఎం కొండయ్య యాదవ్, మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, రాష్ట్ర నాయకులు దూదేకుల మస్తానయ్య ,మట్టం వెంకటేశ్వర్లు ,బీసీ సెల్ నాయకులు పిన్నబోయిన లక్ష్మీనారాయణ లు పాల్గొననున్నారని తెలిపారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు బీసీ సోదరులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదంచేయాలని ఆయన కోరారు

## ఆర్ బి కే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



### - సబ్ కలెక్టర్ కు వినతి


అగ్ని న్యూస్,మార్కాపురం:రైతు భరోసా కేంద్రంలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని,రైతు భరోసా కేంద్రం ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ రాహుల్ మీనా కు వినతి పత్రం అందజేశారు. ఆర్ బీ కే లో పని చేస్తున్న ఉద్యోగులకు ఆర్థికపరమైన విధులను అప్పగించరాదని, చాలా కాలంగా నిలిచిపోయిన మెయింటెనెన్స్ ఫండ్ ను వెంటనే విడుదల చేయాలని, సర్వీస్ రూల్స్ కు సంబందించిన అన్ని రకాల సెలవులను వెంటనే ఎస్ ఆర్ లో నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అంతేకాక ఈ క్రాఫ్ యాప్ పై ఒత్తిడి చేయకుండా సకాలంలో ఇవ్వాలని, ఆర్ బి కే ఉద్యోగులకు క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగులుగా ఫేషియల్ అటెండెన్స్ నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వవలసిందిగా అన్ని రకాల యాప్ లని కలిపి ఒకే యాప్ గా అందించాలని, అద్దెకు తీసుకున్న ఆర్ బీ కే కేంద్రాల కార్యాలయాల గోడౌన్లకు ఇప్పటివరకు బాకీ ఉన్న బకాయిలు మొత్తాన్ని తక్షణమే చెల్లించాలని, ధాన్యం కొనుగోలు పూర్తిగా రైతు భరోసా కేంద్రాల నుండి తీసివేసి పిఎసిఎస్ లేదా డి సి యం ఎస్ మాత్రమే పూర్తి బాధ్యతలు అప్పగించాలని వారు కోరారు.

## ఒక్క అవకాశమని బడుగు బలహీన వర్గాలను నిలువునా ముంచిన వైసీపీ

### - జయహో బిసి కార్యక్రమంలో నూకసాని..కందుల



అగ్ని న్యూస్,కొనకనమిట్ల:ఒక్క అవకాశం అని బడుగు బలహీన వర్గాలను వైసీపీ నిలువునా ముంచిందని ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ , మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలు పేర్కొన్నారు.జయహో బిసి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కొనకనమిట్ల గ్రామం నుండి వాగు మడుగు గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం జరిగిన జయహో బిసి సభలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీలకు అండ దండ అని, అన్న నందమూరి తారక రామారావు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించి అడుగు బలహీన వర్గాలను ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా, సర్పంచ్ లుగా రాజ్యధికారంలో భాగం ఇచ్చారని అదే ఒరవడి సృష్టించారని తర్వాత వచ్చిన నాయకులు ఆ పరంపర కొనసాగించారని తెలిపారు.ఆతరువాత చంద్రబాబు నాయుడు బలహీన వర్గాలకు కార్పొరేషన్ ద్వారాసబ్సిడీ లోన్లు, బీసీలకు ఎస్సీలకు 10 లక్షల రూపాయలు ఇచ్చి విదేశీ విద్య సౌకర్యం కల్పించారన్నారు. అయితే ఇప్పటి వైసిపి ప్రభుత్వం అన్ని పథకాలను అటక ఎక్కించి బీసీలపై హత్యలు,దాడులు చేస్తున్నారని అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారనీ వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీ గెలిస్తే బలహీన వర్గాలు బతికే పరిస్థితి లేదని కావున ఎన్నికల్లో బడుగు బలహీనవర్గాలు ఏకమై జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని మార్కాపురంనియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## జయహో బీసీ కార్యక్రమానికి తరలిరండి

**- ఇమ్మడి కాశీనాథ్**



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం మండలం రాయవరం గ్రామం నందు తెలుగుదేశం పార్టీ మార్కాపురం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జయహో బీసీ కార్యక్రమం విజయవంతం చేయాలని జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఆయన మనవి చేశారు.

# వాహనం ఢీకొని వ్యక్తి కి గాయాలు



అగ్ని న్యూస్, త్రిపురాంతకం:మండలంలోని వెల్లంపల్లి సమీపంలో జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎనిబెర నాసరయ్య కు గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే నాసరయ్య ను వైద్యశాలకు తరలించారు.

## బాధ్యతలు చేపట్టిన మాధవరావు




అగ్ని న్యూస్, కొనకనమిట్ల: కొనకనమిట్ల ఎస్ఐ గా మాధవరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో కంభం, బేస్తవారపేట ఎస్ఐ గా పనిచేశారు.



# దడ పుట్టిస్తున్న కరెంట్ బిల్లులు....!

నిరుపేదలు షాక్ కి గురవుతున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని తమకు అధిక సంఖ్యలో బిల్లులు వేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇంట్లో రెండు బల్బులు ఓ ఫ్యాన్ మాత్రమే ఉన్న.. వేలల్లో బిల్లులు వేస్తున్నారంటూ వాపోతున్నారు.ప్రతినెల తమకు 150 నుంచి 200 మధ్యలో బిల్లు వచ్చేదని... కానీ ఇప్పుడు మాత్రం వేళల్లో బిల్లులు వస్తున్నాయని అంటున్నారు. అంత మొత్తంలో చెల్లించ లేమని చెబితే... బిల్లు కడతారా లేక జైలుకుపోతారని విద్యుత్ అధికారులు బెదిరిస్తున్నారని  ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంట్లో ఉన్న సామాను అమ్మి అయినా సరే బిల్లులు కట్టాలని విద్యుత్ అధికారులు అంటున్నారని వాపోతున్నారు. ఇక ఎస్సీలకు 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ అని జగన్ చెప్పారని, రెండు బల్బులు ఫ్యాన్ కే 200 యూనిట్లకు మించి కరెంటు బిల్లు వచ్చిందని, వసూలు చేస్తున్నారని తెలియజేస్తున్నారు.

## విద్యుత్ శాఖ అధికారుల నిర్వాకం...

మండల కేంద్రమైన తర్లుపాడులో విద్యుత్ శాఖ అధికారుల నిర్వాకాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. గ్రామానికి చెందిన ఓ రెస్టారెంట్ యజమానికి రెండు సంవత్సరాల క్రితం మీటర్ మార్చాలని, మార్చిన తర్వాత చేంజ్ స్లిప్పే పంపించకుండా నిర్లక్ష్యం వహించి, 15 నెలలు డోర్ లాక్ కొట్టడంతో సర్వీస్ నెంబర్ 4222301001439 మీటరుకు 1 లక్ష 26 వేల వేల రూపాయలు బిల్లు వచ్చింది. తప్పిదం జరిగిందని, బిల్లు తగ్గిస్తానని విద్యుత్ శాఖ అధికారి హనుమాన్ నాయక్ హామీ ఇవ్వడంతో మధ్యలో 40 వేల రూపాయలు బిల్లును చెల్లించారు. ఈ క్రమంలోనేరెండు సంవత్సరాలుగా బిల్లు తగ్గిస్తానని నమ్మబలికి, వారి తప్పిదాన్ని కప్పేసుకునే ప్రయత్నంలో, అధిక బిల్లు వచ్చింది అంటూ నిలదీసిన రెస్టారెంట్ యజమానిపై విధులకు ఆటంకం కలిగిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసి భయభ్రాంతులకు గురి చేశారు. గతంలో విద్యుత్ ఏ.ఈ, ఇదే రెస్టారెంట్ యజమానికి సంబంధించిన కోళ్ల ఫారంకు విద్యుత్ పోల్స్ వేసే సమయంలో పదివేల రూపాయలు లంచం డిమాండ్చేయడంతో, గత్యంతరం లేక లంచం ఇచ్చినట్లు వారు తెలిపారు. విద్యుత్ అధికారులు, పోలీసులను సంప్రదించడంతో గ్రామంలోని అధిక బిల్లులు వచ్చిన వినియోగదారులందరూ సుమారు 40 మంది బయటకు వచ్చారు. దొండేటి గురువారెడ్డి అనే వ్యక్తి క్రమం తప్పకుండా బిల్లు చెల్లిస్తుంటాడు. అతనికి చెందిన సర్వీస్ నెంబర్ 4222301000603 కు ఒక్క నెలకి రూ.54355 రూపాయల బిల్లు వచ్చింది. ముఖ్వా సురేష్ అనేవ్యక్తికి చెందిన సర్వీస్ నెంబర్ 4222301000096 కు నెలకి రూ.6,500 బిల్లు వచ్చింది. 4222301001902 కు నెలకు 11000 రూపాయలు వచ్చింది,ఇతని ఇంటిలో కేవలం రెండు బల్బులు, ఒక ఫ్యాన్ మాత్రమే ఉండటం గమనార్హం. ఎస్టి కులానికి చెందిన గరికపాటి అంకయ్య ఇంటికి ప్రభుత్వం ఫ్రీగా కేటాయించిన 200 యూనిట్ల కంటే ఎక్కువ కరెంట్ బిల్లు వచ్చిందని బిల్లులు వసూలు చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే తర్లుపాడులో విద్యుత్ అధికారుల  నిర్వాకం కారణంగా, డోర్ లాక్ పేరుతో, రెండు మూడు నెలలకు ఒకసారి బిల్లులు కొడుతూ అధిక స్లాబ్ రేట్లు పడుతూ, అధిక బిల్లులు చెల్లించలేని బాధితులు ఎందరోఉన్నారు. వారందరూ ఒక్కసారిగా బయటికి వచ్చి సోమవారం "స్పందన" కార్యక్రమంలో వారి వారి సమస్యలపై కేవలం విద్యుత్ శాఖ పై అర్జీలు సమర్పించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తర్లుపాడు గ్రామంలో దడ పుట్టిస్తున్న విద్యుత్ బిల్లుల పై సమగ్ర విచారణ జరిపి,సంబంధిత అధికారులపై తగుచర్యలు తీసుకోవాలని వినియోగదారులు ముక్తకంఠంతో కోరుతున్నారు.










Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)